www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
బుధవారం 15, అక్టోబర్ 2025
పేజీలు 4

పుదుచ్చేరి మాజీ సీఎంకి ఘన సన్మానం

2



# పాలకుర్తి నియోజకవర్గానికి మహర్దశ!







## రూ.24.30కోట్లతో తాండాలకు, గూడాలకు బీటీ రోడ్లు మంజూరు

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, (ఓరుగంటి సైదులు)-అక్టోబర్ 14:

పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులకు మరో ముఖ్యమైన అడుగు పడింది. స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారి అవిశ్రాంత కృషితో నియోజకవర్గంలోని తాండాలు, గూడాలకు సుమారు రూ.24కోట్ల 30లక్షల విలువైన బీటీ రోడ్లు మంజూరయ్యాయి. ఇదివరకే మంజూరైన రూ.6కోట్లతో కలిపి మొత్తం రూ.30కోట్ల 30లక్షల నిధులతో పాలకుర్తి గిరిజన ప్రాంతాలకు మహర్దశ చేకూరింది.

### మంత్రి చేతుల మీదుగా జీవోల ప్రదానం


పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో ఎస్సీ, ఎస్టీ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఎమ్మెల్యేను ఆప్యాయంగా పలకరించారు. నియోజకవర్గంలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధి అంశాలపై ఎమ్మెల్యే సమర్పించిన ప్రతిపాదనలను చర్చించిన అనంతరం, వివిధ మండలాల్లోని తాండాలు, గూడాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి సంబంధించిన రూ. 24.30 కోట్ల విలువైన ప్రభుత్వ ఉత్తర్వులు (జీ.ఓ) ను మంత్రి ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. మా నియోజకవర్గంలోని గిరిజన ప్రాంతాలకు ఇది అభివృద్ధి మార్గం ప్రారంభం. మంత్రి సహకారానికి కృతజ్ఞతలు. ఈ నిర్ణయం వల్ల తాండాల ప్రజలకు సౌకర్యాలు మెరుగుపడతాయి, సులభ రవాణా సౌలభ్యం ఏర్పడుతుంది," అని పేర్కొన్నారు.

### బంజారా భవనాలకు మంత్రి హామీ



అదే సందర్భంలో, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు పాలకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండల కేంద్రాల్లో బంజారా భవనాల నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయాలని మంత్రి గారిని అభ్యర్థించారు. ఈ అభ్యర్థనపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సానుకూలంగా స్పందించారు. "పాలకుర్తి నియోజకవర్గంలో గిరిజనులు అత్యధికంగా ఉన్నారు. వారి సామాజిక, సాంస్కృతిక అవసరాల దృష్ట్యా తాండాలు, గూడాలను మరింత అభివృద్ధి చేసేందుకు బంజారా భవనాలను మంజూరు చేస్తాను," అని హామీ ఇచ్చారు. మంత్రి ఈ కీలక నిర్ణయాలు పాలకుర్తి నియోజకవర్గంలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం వర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యమని అని వారన్నారు. రోడ్ల నిర్మాణం, సామాజిక మౌలిక వసతుల కల్పన వంటి అంశాల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నిరంతర కృషి మరోసారి స్పష్టమైందని స్థానిక నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## పాలకుర్తిని ఆదర్శంగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





## పుదుచ్చేరి మాజీ సీఎం నారాయణస్వామికి ఘన సన్మానం

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 14:**
వనపర్తి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నికల నిర్వహణ కోసం పరిశీలకులుగా వచ్చిన పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి వి.నారాయణస్వామిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెండెం మన్యం యాదవ్ ఘన సన్మానం చేశారు. మంగళవారం రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానం చేశారు. కార్యక్రమంలో ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి, సీనియర్ నాయకులు ఖమర్ మియా తదితరులు పాల్గొన్నారు.

### కుటుంబ కలహాల నేపథ్యం..

## ఇద్దరు పిల్లలను చంపి తల్లి ఆత్మహత్య

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 14:**
హైదరాబాద్ బాలానగర్ ప్రాంతంలో విషాద ఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాల కారణంగా ఓ తల్లి తన ఇద్దరు చిన్నారులను హత్య చేసి, ఆ తర్వాత భవనం పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనలో మృతురాలును చల్లారి సాయిలక్ష్మి (27)గా గుర్తించారు. ఆమె భర్త అనిల్ కుమార్ తో కలిసి పద్మారావు నగర్ ఫేజ్-1, బాలానగర్‌లో నివాసం ఉంటోంది. సాయిలక్ష్మికి ఇద్దరు కవల పిల్లలు చేతన్ కార్తికేయ, లాస్యతవల్లి ఉన్నారు. తాజాగా అందిన సమాచారం మేరకు గత కొంతకాలంగా భర్తతో వచ్చిన కుటుంబ విభేదాలు, వ్యక్తిగత సమస్యల నేపథ్యంలో తీవ్ర మనస్థాపానికి గురైన సాయిలక్ష్మి, ఆవేశంతో తన ఇద్దరు పిల్లలను చంపి అనంతరం బిల్డింగ్ పై నుంచి దూకి ప్రాణాలు తీసుకుంది. ఈ ఘటనతో ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## గురుకుల విద్యార్థినిని ఆత్మహత్య

**జోగులాంబ గద్వాల, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 14:**
జిల్లాలో విషాదం నెలకొంది. ఈ చదువు చదవలేక పోతున్నానని నోట్ రాసి గురుకుల కాలేజీ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. అయితే ప్రేమ వేధింపులతోనే తన కూతురు ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. గద్వాల జిల్లా మల్దకల్‌కు చెందిన ఉప్పరి నగేశ్ కుమార్తె ప్రియాంక (17) మహబూబ్‌నగర్ జిల్లా రాంరెడ్డిగూడ సోషల్ వెల్ఫేర్ కాలేజీలో ఇంటర్ ఫస్టియర్ చదువుతోంది. సోమవారం నాడు బాత్‌రూంలోని కిటికీకి ప్రియాంక ఉరివేసుకుంది. ఇది గమనించిన తోటి విద్యార్థులు కాలేజీ సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో వెంటనే వారు ఆస్పత్రికి తరలించారు. కానీ పరిస్థితి విషమించడంతో మంగళవారం తెల్లవారుజామున ప్రియాంక మృతిచెందింది. హాస్టల్‌లో ఉండటం తనకు ఇష్టం లేదని మూడు రోజుల క్రితం ప్రియాంక తన తల్లిదండ్రులకు ఫోన్ చేసింది.. అయితే అక్కడకే ఉండి చదువుకోవాలని ఆమె తండ్రి చెప్పాడని పోలీసులకు తోటి విద్యార్థులు తెలిపారు.

### మంత్రుల మధ్య

# విభేదాలు అబద్ధం

- మీడియా చిట్‌చాట్‌లో మంత్రి ఉత్తమ్



**నల్గొండ, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 14:**
ఇరిగేషన్ శాఖలో అవినీతి ఆరోపణలు అవాస్తవమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. తన శాఖ, తన జిల్లా అభివృధ్ధి పనులపై తాను ఫోకస్ పెట్టానని వ్యాఖ్యానించారు. మంత్రుల మధ్య సమన్వయం ఉందని.. విబేధాలు లేవని క్లారిటీ ఇచ్చారు. మంగళవారం ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేశారు. తన శాఖలో బదిలీలు నిబంధనల ప్రకారం జరిగాయని.... ప్రాసెస్ అంతా తానే దగ్గరుండి చూశానని చెప్పుకొచ్చారు. నీటి వాటాల్లో తెలంగాణ హక్కుల కోసం పోరాటం చేస్తూనే ఉన్నామని ఉద్ఘాటించారు. కర్ణాటకలో కాంగ్రెస్, మహారాష్ట్రలో బీజేపీ, ఏపీలో టీడీపీ ఉన్నా తమ హక్కులను వదులుకోబోమని స్పష్టం చేశారు. బనకచర్ల, ఆల్మట్టిపై తాము నిబంధనల ప్రకారం ్÷ట్ చేస్తున్నామని తెలిపారు. కృష్ణా, గోదావరిలో నీటి వాటాల కోసం తమ ప్రభుత్వం కమిట్‌మెంట్‌తో పనిచేస్తోందని పేర్కొన్నారు. త్వరలోనే తాము మహారాష్ట్ర వెళ్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పుకొచ్చారు. కేసీఆర్ పదేళ్లలో చేసింది ఏమిలేదని ఆక్షేపించారు. కాళేశ్వరం పేరుతో మిగతా ప్రాజెక్టులను కేసీఆర్ పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు. కాళేశ్వరం నీళ్లు లేకున్నా... భారతదేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా పంటలు పండాయని నొక్కిచెప్పారు. ధాన్యం కొనుగోలు కోసం రూ.25 వేల కోట్లు రైతులకు కేటాయిస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

### జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్‌కు

# గుణపాఠం తప్పదు

- మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరిక



**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 14:**
జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో భారత రాష్ట్ర సమితి గూబ గుయ్యిమనేట్లు ఓటర్లు తీర్పు ఇవ్వబోతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ ఉప ఎన్నికలో ఆ పార్టీ చిరునామా గల్లంతవుతుందని జోస్యం చెప్పారు. పదేళ్లలో ఆ పార్టీ పాలనలో జూబ్లీహిల్స్‌లో ఏం అభివృద్ధి జరిగిందో చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని ఓడగొట్టారు. పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా సీట్లు ఇచ్చారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బుద్ధి చెప్పారు. జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్ల నమోదుకు భారత రాష్ట్ర సమితి, భాజపాలదే బాధ్యతని అన్నారు. మాగంటి సునీతతో కన్నీరు పెట్టిస్తూ.. గులాబీ పార్టీ ఓట్లు దండుకోవాలని చూస్తోందని పొన్నం విమర్శించారు. ఈ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గట్టి బుద్ధి చెప్పబోతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. గత పదేళ్లుగా ఆ పార్టీ పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి పరంగా ఏ మాత్రం ముందుకు సాగలేదని, ఇప్పుడు ప్రజలే ఆ విఫలతకు తీర్పు ఇవ్వబోతున్నారని అన్నారు. పదేళ్ల పాలనలో అభివృద్ధి పేరుతో ఒక్క రోడ్డు సరిచేయలేని బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు ఓట్ల కోసం నటన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే ఆ పార్టీకి గట్టి షాక్ ఇచ్చారని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలకూ ప్రజలు సరైన పాఠం చెప్పబోతున్నారని ఆయన స్పష్టం చేశారు. ఈసారి ఓటర్లు మోసపోవడం లేదని తీవ్ర విమర్శలు గుప్పించారు.

### బిసి రిజర్వేషన్లు అడ్డుకున్న

# బిజెపి, బిఆర్ఎస్

- అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో తట్టుకోని బిఆర్ఎస్
- మంత్రి కొండా సురేఖ మండిపాటు

**వరంగల్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 14:**
కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై బీఆర్ఎస్ శ్రేణులు సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మంత్రి కొండా సురేఖ పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీల నేతలు కలిసి స్థానిక ఎన్నికలని అడ్డుకున్నారని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్‌కి కట్టుబడి 42శాతం రిజర్వేషన్లు ఇస్తున్నామని.. అసెంబ్లీలో చర్చ జరిపి ఆమోదించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా తూర్పు నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ నిధులు అందించామని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం రూ.200 కోట్ల నిధులను తమ ప్రభుత్వం కేటాయించిందని ప్రకటించారు మంత్రి కొండా సురేఖ. త్వరలోనే ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకి భూమి పూజ చేస్తామని వివరించారు. అర్హులైన లబ్దిదారు లందరికీ రేషన్ కార్డులు అందించామని స్పష్టం చేశారు. త్వరలోనే వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రారంభోత్సవం చేస్తామని వెల్లడించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట వేశామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# లోన్ పేరుతో సైబర్ మోసం

- దాదాపు 8లక్షలు పోగొట్టుకున్న వ్యక్తి

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 14:**
సైబర్ మోసాల ఎంతగా అవగాహన కల్పిస్తున్న ప్రజలు మోసపోతునే ఉన్నారు. తాజాగా హైదరాబాద్‌లోని బేగంపేటలో ఓ వ్యక్తిని సైబర్ కేటుగాళ్లు మోసగించారు. ఈ కేసుకి సంబంధించిన వివరాలను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు మంగళవారం వెల్లడించారు. హైదరాబాద్‌లో ఫేక్ ఎన్జీవో లోన్ స్కామ్ వెలుగులోకి వచ్చింది. ఈ స్కాంలో రూ.7.9 లక్షలు బేగంపేటకు చెందిన 30 ఏళ్ల వ్యక్తి మోసపోయాడు. వాట్సాప్ కాల్‌లో ఫౌండర్ సల్మాన్ ఖాన్ డీపీతో ఓ వ్యక్తి రూ.50 లక్షల లోన్ హామీ ఇచ్చాడు. మొదటగా రూ.10 లక్షలు కట్టాలని అడిగాడు. ఆ తర్వాత లోనుకి కావాల్సిన పైసలు ఇస్తానని నమ్మబలికాడు. ఇది నిజమనుకున్న బాధితుడు రూ.7.9లక్షలు కట్టాడు. ఆ తర్వాత బాధితుడిని నేరగాళ్లు మోసం చేశారు. చివరికి మోసపోయినట్లు గ్రహించి బాధితుడు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.అపరిచిత వ్యక్తుల లోన్ ఆఫర్లను నమ్మవద్దని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు. ముందస్తు ఫీజులు, టాక్స్‌లు కట్టవద్దని తెలిపారు. సెలబ్రిటీ డీపీలు లేదా అనుమానాస్పద అకౌంట్లపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ధ్రువీకరించిన రిజిస్టర్ సంస్థల ద్వారా మాత్రమే లోన్ అభ్యర్థించాలని సూచించారు. సైబర్ క్రైమ్ మోసం జరిగితే డయల్ - 1930 ద్వారా లేదా ఫిర్యాదు చేయాలని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు.

# ప్రజాస్వామ్య పద్ధతిలోనే డిసిసిల ఎంపిక



### -డిసిసి ఎన్నికలు పార్టీ పటిష్ఠానికి ఢిల్లీ అధిష్ఠానం నిర్ణయం

### -పుదుచ్చేరి మాజీ సీఎం వి. నారాయణ-స్వామి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

దేశవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీలను ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకునేందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయించిందని ఆ పార్టీ కేంద్ర పరిశీలకులు, పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి వి. నారాయణస్వామి అన్నారు. మంగళవారం వనపర్తి లో డిసిసి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, అబ్జర్వర్లు ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్, సంధ్యారెడ్డి, కోటేశ్వరరావు, శ్రీకాంత్ గౌడ్, జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని పటిష్ట పరిచేందుకు గ్రామస్థాయి నుంచి ప్రజాస్వామ్య పద్ధతిలో కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పాదయాత్ర నిర్వహిస్తూ యువకులు, మహిళలు, పార్టీ కార్యకర్తల మనోభావాలను తెలుసుకుంటున్నారని చెప్పారు. ఇందులో భాగంగా తాను వనపర్తి, నాగర్ కర్నూల్, గద్వాల జిల్లాల కాంగ్రెస్ జిల్లా కమిటీలను ఏర్పాటు చేసేందుకు వచ్చినట్లు తెలిపారు. పార్టీలో సుదీర్ఘ అనుభవం కలిగిన సమర్ధులకే జిల్లా కమిటీ అప్పగిస్తామని ఈ ఎన్నికలు పూర్తి ప్రజాస్వామ్య పద్ధతిలో కాంగ్రెస్ పార్టీ క్యాడర్ మనోభావాలకు దగ్గరగా ఉంటాయన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం దీర్ఘకాలికంగా పనిచేసిన వారికే అవకాశం కల్పిస్తామని చెప్పారు. పార్టీ పట్ల ప్రజల్లో మరింత విశ్వాసాన్ని, విధేయతను కల్పించాల్సిన బాధ్యత డిసిసి లపై ఉందని గుర్తు చేశారు. అంతకుముందు చిన్నారెడ్డి మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఏర్పాటుకు ముఖ్య నాయకుల సలహాలు, సూచనలు తీసుకొని క్రింది స్థాయి నుంచి కార్యకర్తల అభిప్రాయం మేరకే డిసిసి ఎంపిక ఉంటుందని చెప్పారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో 15 మండలాల అధ్యక్షుల సలహాల మేరకు అభ్యర్థి ఎంపిక ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## బాధిత కుటుంబానికి 20 లక్షల బీమా చెక్కు అందజేత

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:

మండల పరిధిలోని మద్దిగట్ల గ్రామానికి చెందిన వాకిటి మన్యంకొండ (60) ఇటీవల కరెంటు షాక్ తో మృతి చెందాడు. కాగా అతడు పెద్దమందడి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖలో 1000 తో ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నాడు. ఈ నేపథ్యంలో అతని భార్య వాకిటి వెంకటమ్మకు 20 లక్షల బీమా మొత్తాన్ని బ్యాంకు మేనేజర్ జ్ఞానేష్ గౌడ్ మంగళవారం చెక్కు రూపంలో అందజేశారు. అలాగే పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన కింద ఐదుగురు లబ్ధిదారులకు రెండు లక్షల చొప్పున బీమా మొత్తాలు గత మూడు నెలల్లో అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ బిడియం నరేష్ బ్యాంకు మిత్ర గట్టు రాధాకృష్ణ, సింగిరెడ్డి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పుదుచ్చేరి మాజీ సీఎం నారాయణ స్వామికి ఘన సన్మానం

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



వనపర్తి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నికల నిర్వహణ కోసం పరిశీలకులుగా వచ్చిన పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి వి. నారాయణస్వామిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెండెం మన్యం యాదవ్ ఘన సన్మానం చేశారు. మంగళవారం రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానం చేశారు. కార్యక్రమంలో ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి, సీనియర్ నాయకులు ఖమర్ మియా తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ అబ్జర్వర్ ల నిర్ణయానికే కట్టుబడి పనిచేస్తాం :ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి ఎంపికపై ఏఐసీసీ అబ్జర్వర్ లు తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. ఎవరిని నాయకుడిగా నియమించినా అందరం కలిసి పనిచేసేందుకు సిద్ధమని ఆయన స్పష్టం చేశారు.మంగళవారం వనపర్తి పట్టణంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో జరిగిన "సంఘటన్ సృజన్ అభియాన్" కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పాండిచ్చేరి మాజీ సీఎం, ఏఐసీసీ అబ్జర్వర్ వి.నారాయణస్వామి, మాజీ ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్, బొజ్జ సంధ్యారెడ్డి, కోటేశ్వరరావు, శ్రీకాంత్ గౌడ్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి తదితరులు హాజరయ్యారు.

రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో మెరుగైన పాలన అందిస్తోందని ఎమ్మెల్యే మేఘారెడ్డి కొనియాడారు. భారత్ జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ స్ఫూర్తిగా బీసీ, ఎస్సీ వర్గాలకు న్యాయం కలిగే విధంగా రిజర్వేషన్లను అమలు చేస్తున్నట్లు తెలిపారు.డిసిసీ అధ్యక్షుడి ఎన్నిక ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలని, జిల్లా పరిస్థితుల మేరకు అర్హత కలిగిన నాయకుడిని ఎంపిక చేస్తారని, నారాయణస్వామి వంటి అనుభవజ్ఞుడిని ఎంపిక చేయడం గర్వకారణమన్నారు.

"సముద్రం లాంటి కాంగ్రెస్ పార్టీలో చిన్న విభేదాలు సహజం, వాటిని పక్కన పెట్టి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం లక్ష్యంగా మనమంతా ఒక్కటిగా కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# ప్రజలకు నిత్యం అందుబాటులో లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు

### బియ్యం నిత్యవసర సరుకులు, పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు, పలకలు, బలపాలు, వాటర్ బాటిల్ లు పంపిణీ

తొర్రూరు (నేటి ఫోకస్ న్యూస్/ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఊ అక్టోబర్ 14:




మంగళవారం తొర్రూరు డివిజన్ లోని ప్రజలకు నిత్యం అందుబాటులో లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు, బియ్యం నిత్యవసర సరుకులు, పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు, పలకలు, బలపాలు, వాటర్ బాటిల్ లు పంపిణీ లయన్స్ క్లబ్ ఆఫ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సప్రజలకు నిత్యం అందుబాటులో లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు, క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. పట్టణ కేంద్రంలోని వందేమాతరం ఫౌండేషన్ లో బియ్యం నిత్యవసర సరుకులు, ఖానాపురం పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు, పలకలు, బలపాలు, వాటర్ బాటిల్ లు, కుమ్మరి కుంట్ల పాఠశాలలో బ్యాగ్స్, ఆల్ ఇన్ వన్ పుస్తకాలు, హమాలి కూలీలకు టీ షర్ట్ లు పంపిణీ చేశారు.అంబేద్కర్ క్రాస్ రోడ్డులో అన్న ప్రసాద వితరణ, ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నప్రసాద,మందుల పంపిణీ చేసి డాక్టర్లను సన్మానం చేశారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా రామ నరసయ్య మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ప్రతినిధుల జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ జిఎంటి కోఆర్డినేటర్ లయన్ వెంకటరెడ్డి,లయన్ ఎవల్యూషన్ చైర్మన్ రేగురి వెంకన్న, ఆర్ సి దామెర సరేష్, జెడ్ సి చిదిరాల నవీన్, క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్,క్లబ్ జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్, వేముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్/ప్రతినిధి ఓరుగంటి సైదులు ) అక్టోబర్ 14:

తొర్రూరు పట్టణంలో ఆరో వార్డుకు చెందిన మంగళ పెల్లి బాలాజీ తండ్రి మంగళపెల్లి కిష్టయ్య, అదేవిధంగా మంగళపల్లి యాకయ్య, మంగళపల్లి ప్రసాద్, మంగళపల్లి రవి గార్ల తండ్రి మంగళంపల్లి చిన్న వీరయ్య మరియు రెండో వార్డుకు చెందిన లెక్కల సత్తెమ్మ గార్లు ఇటీవల మరణించగా నేడు వారి నివాసాలకు మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు విచ్చేసి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వారి వెంట



తొర్రూర్ మండల మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, తొర్రూర్ మండల మాజీ జెడ్పిటిసి మంగళపెల్లి శ్రీనివాస్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు రాయిశెట్టి ఉపేందర్, ఆరో వార్డు అధ్యక్షులు రాయిశెట్టి వెంకన్న, ధరావత్ జై సింగ్, మంగళపెల్లి ఆశయ్య, ధోనికెన కుమారస్వామి,పేర్ల జంపా, మంగళంపల్లి నాగరాజు, మంగళపల్లి (తోళ్ల )కృష్ణ, వేర్పుల రవి,మంగళపెల్లి సుధాకర్, గూడేల్లి దయాకర్, మంగళ పెల్లి స్వామి, అర్వపల్లి,ఎల్లయ్య, చంద్రయ్య, సోమయ్య ,వెంకటయ్య, మృతుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఫోక్సు చట్టంలో శిక్షలు కఠినంగా ఉంటాయి

## పద్దెనిమిది సంవత్సరాల లోపు బాల బాలికలను ఎవరైనా లైంగికంగా వేధించినట్లయితే శిక్షలు తప్పవు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ స్వాతి మురారి

(నేటి ఫోకస్ న్యూస్/ప్రతినిధి ఓరుగంటి సైదులు) అక్టోబర్ 14:




ఫోక్సు చట్టంలో శిక్షలు కఠినంగా ఉంటాయి, పద్దెనిమిది సంవత్సరాల లోపు బాల బాలికలను ఎవరైనా లైంగికంగా వేధించినట్లయితే శిక్షలు కఠినంగా ఉంటాయని, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ స్వాతి మురారి అన్నారు.

మంగళవారం మహబూబాద్ జిల్లా కేంద్రంలోని ధర్మన్న కాలనీలో కస్తూరిబా గాంధీ పాఠశాల, జూనియర్ కళాశాలలో బాల్యవివాహాలు చేసుకోవడం వలన జరిగే నష్టాలను గురించి జడ్జి తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల ప్రకారం 11-10-2025 అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బాల్య వివాహ నిషేధ చట్టం గురించి జూనియర్ సీనియర్ కేటగిరీలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థినిలకు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం జరిగింది.

ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. బాల్యవివాహాలు చేసుకోవడం వలన చిన్న పిల్లలు శారీరక, మానసిక వికాసము చెందకపోవడం వలన అనేక అనేక రకాలైనటువంటి సమస్యలు ఉత్పన్నం అవుతాయని అందుగురించే ప్రభుత్వం బాల్యవివాహాలను నిషేధించందని, అలా కాకుండా ఎవరైనా ఎక్కడైనా చట్టాన్ని ఉల్లంఘించినట్లయితే వివాహము చేసిన ప్రోత్సహించిన కూడా శిక్షాహరులని తెలియజేయడం జరిగింది. ఈ చట్టం ప్రకారం పద్దెనిమిది సంవత్సరాల లోపు బాల బాలికలు ఎవరైనా లైంగికంగా వేధించినట్లయితే చట్టపరిధిలోకి వస్తుందని, పొక్సో చట్టంలో శిక్షలు కఠినంగా ఉంటాయని, అందుకు 20 సంవత్సరముల వరకు కూడా శిక్ష పడే అవకాశం ఉందని జడ్జి తెలియజేశరు. ఈ కార్యక్రమంలో మహిళా న్యాయవాది శృతి, కళాశాల ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

# ప్రజలు ఆరోగ్య ఆహార నియమాలు పాటించాలి

## ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్

తొర్రూరు టనేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులుఊ అక్టోబర్ 14:

ప్రజలు ఆరోగ్య ఆహార నియమాలు పాటించాలి, నేటి పరిస్థితుల్లో ఆరోగ్య సంరక్షణ కొరకు ఆహార నియమాలు పాటించాలని జిల్లా ఎన్ఎస్ఎస్ కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని దుబ్బ తండలో జిల్లా తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మీ ఆధ్వర్యంలో 4వ రోజు ప్రత్యేక శిధిరంలో భాగంగా శారీరక వ్యాయామ కార్యక్రమాన్ని నిర్వహించారు. .ఈ సందర్భంగా అనిల్ కుమార్, మిడిల్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ఒ. స్రవంతి లు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నేటి పరిస్థితుల్లో ఆహార నియమాలు పాటించాలని, ఆరోగ్యమే అసలైన సంపదని, యువత సమాజానికి ఆదర్శంగా నిలవాలంటే శారీరక, మానసిక ఆరోగ్యం కలిగి ఉండాలని అన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని, పరిశుభ్రత, నీటి సంరక్షణ, మరియు వ్యాధుల వ్యాప్తి మరియు నివారణపై ప్రజల్లో




అవగాహన కల్పించాలని సూచించారు. మితాహారం, వ్యాయామంతో శరీరం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో ఉండాలని, ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని,మంచి ఆరోగ్యానికి ఆహార అలవాట్లే ప్రధానమని,ఆహార అలవాట్లు,ప్రతి రోజు వ్యాయామం చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు. షుగర్, బరువు, హిమోగ్లోబిన్, బీపీ, మరియు సాధారణ ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. డాక్టర్లు ప్రజలకు ఆరోగ్య రక్షణకు సంబంధించిన సలహాలు ఇవ్వడమే కాకుండా సమతుల్య ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం, శుభ్రమైన నీరు త్రాగడం వంటి అలవాట్లను అలవరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రజిని, ఏఎన్ఎం శ్రీలత, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఝాన్సీ, త్రిష, నవ్య, సంగీత తదితరులు పాల్గొన్నారు.

# సూర్య ఘర్ 'తో డబ్బు ఆదా

తొర్రూరు (నేటి ఫోకస్ న్యూస్/ ప్రతినిధి ఓరుగంటి సైదులు) అక్టోబర్ 14:

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకొని డబ్బు ఆదా చేసుకోవచ్చని పి ఎం ఎస్ జి%-% ఎం బి వై జిల్లా మేనేజర్ జి రాజేందర్ తెలిపారు. మంగళవారం మహబూబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంపై పి ఎం ఎస్ జి ఎం బి వై ప్రతినిధులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా మేనేజర్ మాట్లాడుతూ.... సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటుతో సొంతంగా విద్యుత్‌ను ఉత్పత్తి చేసి బిల్లుల భారాన్ని తగ్గించుకునేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టిం దన్నారు. జాతీయ స్థాయిలో నేషనల్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీ(ఎన్‌పీఐఏ), రాష్ట్ర స్థాయిలో స్టేట్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీలు (ఎస్ఐఏ) ఈ పథకాన్ని అమలు చేస్తాయని తెలిపారు. ప్రజలు పెద్దఎత్తున ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. సూర్యఘర్ యోజన కింద 2 కిలోవాట్ సామర్థ్యం గల సిస్టమ్‌లకు సోలార్



యూనిట్ ధరలో 60 శాతం, 2 నుంచి 3 కిలోవాట్ సామర్థ్యం సిస్టమ్‌లకు అదనపు సిస్టమ్ ఖర్చులో 40 శాతం సబ్సిడీని, 3 కిలోవాట్ వరకూ రూ.78 వేల వరకూ కేంద్ర ప్రభుత్వం రాయితీగా అందిస్తుందన్నారు. దరఖాస్తు దారులు సోలార్ ప్యానెళ్లను అమర్చుకో వడానికి అనువైన పైకప్పు ఉన్న ఇల్లు, విద్యుత్ కనెక్షన్ కలిగి ఉండాలన్నారు. గృహాలతో పాటు ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, కళాశాలలు తదితర వాటిపై సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. దరఖాస్తు చేయాలనుకునేవారు www. Pm-suryaghar.gov.inను సందర్శించాలన్నారు. మరిన్ని వివరాలకు 6304903927, 9989998525 ఫోన్ నెంబర్లలో సంప్రదించ వచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ నవీన్ కుమార్, కేసముద్రం ఏడీఈ ఐలయ్య, ఏఈ రాజు, లైన్మెన్ యశ్వంత్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.